# యోసేపువలె మనం కూడ దేవుడు మనకు అప్పగించిన వాటి విషయంలో జవాబుదారులమై ఉన్నాం

పిల్లలకు బోధించేవారు విధిగా S3b పాఠం చదవాలి

**ప్రార్థన :** "తండ్రియైన దేవా, ఈ విశ్వమంతా, ఈ సృష్టి యావత్తూ నీదే. మాకున్నదంతా నీవిచ్చినదే. మాకున్న దానిని జాగ్రత్తగా చూసుకోడానికి దాని ద్వారా నిన్ను మహిమ పర్చడానికి కావల్సిన బలం దయచేయి, ఆమెన్"

**1. ప్రార్థన మరియు దేవుని వాక్యం ద్వారా నిన్ను నీవు సిద్ధపర్చుకో**

అనాది కాలం నుండి ఇప్పటి వరకు, దేవుడు మానవులకు తాను సృష్టించిన ఎన్నో విషయాలను అప్పగిస్తూనే ఉన్నాడు.

**ఆదికాండం 1:26-28** చదవండి. ఈ వాక్యంలో మానవుడు ఈ లోకాన్ని ఏలడానికి ఏ విధంగా నియమించబడ్డాడో చూస్తాం. క్రింది ప్రశ్నలు చదవక ముందు ఆ వాక్యభాగాన్ని పూర్తిగా చదవండి.




ఎ) మానవులు తామున్న నేలమీద అధికారాన్ని ఎవరి నుండి పొందారు?

బి) తమ పశుసంపద మీద అధికారాన్ని వారు ఎవరి నుండి పొందారు?

సి) తమ కివ్వబడిన నేల, పొలము పశుపక్ష్యాదులను గూర్చి మానవులు ఎవరికి లెక్క అప్పజెప్పాలి?

*(జవాబులు : ఎ) దేవుని నుండి బి) దేవుని నుండి సి) దేవునికి)*

**ఆది.కా. 39:2-5** చదవండి ఐగుప్తులో ఒకపెద్ద ఇంటికి యోసేపు ఎలా గృహనిర్వాహకుడయ్యాడో దానిలో వ్రాయబడిఉంది.



ఎ) ఇతరుల ఆస్తులను కాపాడే ఉద్యోగంలో మనమున్నప్పుడు, మనమేం చేయాలని దేవుడు కోరుతున్నాడు?

బి) ఇతరుల ఆస్తులను మనం సరిగ్గా కాపాడినప్పుడు, వారి కార్యకలాపాలను సరిగ్గా నిర్వహించినప్పుడు, ఇతరులు మనలను చూసి ఏమనుకొంటారు?

*(జవాబులు : ఎ) వారి ఆస్తిపాస్తులను జ్ఞానపూర్వకంగా కాపాడి వారు ఆశీర్వదించబడేలా చూడాలని బి) వారు మనలను నమ్ముతారు)*

**లూకా 12:42-48** చదవండి. మన ఆస్తిపాస్తుల నిర్వహణ మనమెలా చేయాలో యేసు ఈ వాక్యభాగంలో చెప్పాడు.

- యేసు తాను తిరిగి వచ్చినప్పుడు మంచి గృహ నిర్వాహకులకు ఎటువంటి బహుమానమిస్తాడు? *(జవాబు 42-44 వచనాలు)*
- తమకున్న ఆస్తిపాస్తుల విషయంలో తనకు అవిధేయులయ్యే వారిని యేసు ఏం చేస్తాడు? *(జవాబు 45-47 వచనాలు)*
- అధికమైన ఆస్తిపాస్తులుగల వారు ఏం చేయాలని యేసు కోరుతున్నాడు? *(జవాబు 48వ వచనము)*

**1 కొరింథీ 4:1-4** చదవండి తన సత్యాన్ని కాపాడి దానికి గృహ నిర్వాహకులుగా ఉండాల్సిన వారిని గూర్చి దేవుడే మంటున్నాడో దీనిలో చూడండి.

- గృహ నిర్వాహకులుగా లేక జవాబుదారులుగా మన నుండి దేవుడు ఏం ఆశిస్తాడు? *(జవాబు : మనం నమ్మకంగా ఉండాలని కోరుతాడు)*
- గృహనిర్వాహకులమైన మనలను ఎవరు పరీక్షిస్తారు? *(జవాబు : ఇతరులు, న్యాయస్థానాలు మరియు దేవుడు)*

**1 థెస్సలోనిక 4:1-8లో** మనం మన దేహాలను ఎలా కాపాడుకోవాలో చదవండి.

- మన శరీరాల మీద అధికారం ఎవరికుంది? *(జవాబు : 1, 2 వచనాలు)*
- ఈ భూమి మీద మనం జీవించే సమయంలో మన శరీరాలను ఎలా ఉపయోగించాలి? *(జవాబు : 3-5 వచనాలు)*
- మన శరీరాల ద్వారా మనం ఇతరులను మోసగించినట్టయితే దేవుడేం చేస్తాడు? *(జవాబు : 6వ వచనం)*
- మన శరీరాలను మనం సరిగ్గా కాపాడుకోవడానికి దేవుడు మనకేమిచ్చాడు? *(జవాబు : 7, 8 వచనాలు)*

**1 పేతురు 4:10-11లో** మీ ఆత్మీయ వరాలను ఎలా కాపాడుకోవాలో తెలుసుకోండి.

- మనలో ఎవరికి ఆత్మీయ వరాలు ఇవ్వబడ్డాయి? *(జవాబు : ప్రతి ఒక్కరికి)*
- రెండు రకాల ఆత్మీయ వరాలవల్ల ఉపయోగమేమి? *(జవాబు: దేవుని కొరకు మాట్లాడడం, దేవుని కొరకు సేవ చేయడం)*
- మన ఆత్మ వరాలను ఉపయోగించడానికి కావల్సిన శక్తి మనకు ఎవరి నుండి వస్తుంది? *(దేవుని నుండి)*
- మనం మన ఆత్మవరాలనుపయోగించినప్పుడు ఎవరు మహిమ పొందుతారు? *(యేసు క్రీస్తు)*

**2. వారంలో చేపట్టవల్సిన కార్యక్రమాలను మీతోటి పనివారితో కలిసి రూపొందించుకొండి.**

అందరూ కలిసి క్రింది విషయాలను ఎంత బాగుగా లేక వాటి బాధ్యతలనెలా నిర్వహిస్తున్నారో చర్చించుకొండి. 1) మీ ఆస్తిపాస్తులు 2) ఇతరుల ఆస్తిపాస్తులు 3) దేవుని సత్యం 4) మీ శరీరాలు 5) మీ ఆత్మవరాలు.

వీటి నిర్వహణలో తామింకెంత సమర్థవంతంగా పనిచేయగలిగి ఉండేవారో ప్రతి ఒక్కరు సాక్ష్యమివ్వాలి.

కలిసి ప్రార్థించండి. ఈ విషయాలన్నింటిలో నమ్మకంగా ఉండడానికి సహాయం చేయమని ప్రభువును కోరండి.

ఎవరైతే మంచి నిర్వాహకులుగా ఉండాల్సి ఉందో అటువంటి విశ్వాసులను దర్శించి బలపర్చండి.

- పైన ఇవ్వబడినటువంటివే మరికొన్ని వాక్యభాగాలు చదవండి.
- విశ్వాసులు నమ్మకంగా ఉండగలిగేలా సహాయపడమని వారితో కలిసి దేవున్ని ప్రార్థించండి.

**3. మీతోటి పనివారితో కలిసి ఆరాధనా సమయానికి కార్యక్రమం రూపొందించుకొండి.**

నమ్మకమైన నిర్వాహకులుగా ఉండడం గూర్చి మంచి జవాబుదారీ తనం గూర్చి బోధించే వాక్యభాగాలను చదివి వివరించండి అంటే పైన పేర్కొనబడిన వంటివన్న మాట.

నిర్వాహకత్వమును గూర్చి క్రింద ఇవ్వబడిన అంశాలను వివరించండి.

- ప్రతి మంచి విషయాన్ని దేవుడే సృష్టించాడు అయనే వాటి స్వంతదారుడు, యజమాని.
- మనుషులందరికి దేవుడు వివిధ విషయాలను అప్పగిస్తాడు.(జీవితం, శరీరం, నేల, జంతువులు, ఆస్తిపాస్తులు, ఉద్యోగాలు, డబ్బు, దేవుని వాక్యం, ఆత్మవరాలు మొదలైనవి)
- దేవుడు మనకు చేసిన వాగ్దానాల విషయంలో పూర్తిగా నమ్మకంగా ఉన్నాడు.
- ఆయన మనకప్పగించిన వాటన్నింటి విషయంలో మనం నమ్మకంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు.
- మనమెంత నమ్మకంగా ఉన్నామన్న విషయంలో మనలో ప్రతి ఒక్కరికి దేవుడు తీర్పు తీరుస్తాడు.
- తన శరీరంతో ఇతరులను మోసగించే ప్రతి విశ్వాసిని దేవుడు క్రమశిక్షణలోకి తెస్తాడు.
- తమకున్న దానంతటి విషయంలో నమ్మకంగా ఉండేవారికి దేవుడు ప్రతిఫలమిస్తాడు.

నీవు మంచి నిర్వాహకునిగా ఉండడానికి దేవుడెలా సహాయపడుతున్నాడో వివరించు.

తమకు నిర్వాహకత్వంలో దేవుడెలా తోడ్పడుతున్నాడో వివరించమని విశ్వాసులను కోరండి. వారు చెప్పేదంతా *ముందు ఓపికగా వినండి. ఆ తర్వాత ఒకవేళ వారు క్రింది విషయాలు పేర్కొననట్లయితే మీరు చెప్పవచ్చు.*

**ఆయన పక్షాన నిర్వాహకులముగా ఉండడానికి దేవుడు మనకప్పగించిన విషయాలు**

**మన శరీరాలు** – వాటిని మనం పోషించి, కాపాడి, పవిత్రంగా ఉంచాలి.

**మన స్థలాలు**, నేల – మనం దానిని కాపాడి నిస్సారం కాకుండా చూడాలి.

**మన పశుపక్ష్యాదులు** – వాటితో జీవిస్తూ వాటిని దయగా చూడాలి.

**మన డబ్బు** – దాని ద్వారా మన అవసరాలు తీర్చుకోవడం మాత్రమేకాక ఇతరుల అవసరాలు కూడ తీర్చాలి.

**మన బిడ్డలు** – వారిని జాగ్రత్తగా పెంచి, కాపాడి సువార్తనందించాలి.

**మన తల్లిదండ్రులు**–మనం వారిని గౌరవించి జాగ్రత్తగా సంరక్షించాలి.

**మన ఇల్లు** మరియు **ఆస్తిపాస్తులు**–అవసరాన్ని బట్టి ఇతరులతో పంచుకోవాలి.

**మన ఆత్మ వరాలు** – వాటి ద్వారా ఒకరికొకరం సేవచేయాలి.

**మన జ్ఞానం** – అవసరమైన వారికి దానినందించాలి.

**మన విశ్వాసం**–దానిని ప్రతిదినం ఆచరణలో ఉంచాలి.

ఇవికాక అదనంగా మీరింకే అంశాలైనా చెప్పగలరా? అలోచించండి!

పిల్లలు నాటిక ప్రదర్శించునట్లు వారు సిద్ధపర్చుకొనిన ప్రశ్నలు అడుగునట్లు చూడండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి **2 దినవృ.35:15-19** చదవండి. దేవుని ప్రజలు నిర్లక్ష్యంగా, ఆచరించకుండా ఉన్న పస్కా పండుగను మంచి రాజైన యోషియా తిరిగి వారు ఆచరించేలా చేసిన విషయం అందులో వ్రాయబడి ఉంది. ప్రభురాత్రి భోజనమంటే క్రైస్తవుల పస్కా పండుగయే.

అందరూ కలిసి 1 కొరింథీ.14:2ను కంఠస్థం చేయండి. నిర్వాహకులుగా ఉండేవారు నమ్మకంగా ఉండవల్సిన అవసరం గూర్చి దానిలో ఉంది.

విశ్వాసులంతా ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా విడిపోవాలి. తమ అవసరతలు చెప్పుకోవాలి మంచి నిర్వాహకులుగా ఉండాలన్న తమ ఉద్దేశాన్ని ఒకరికొకరు తెలియజేసుకోవాలి. ఒకరికొరకొకరు ప్రార్థన చేయాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net